# SDG HH Survey by Volunteers

# Consistent Rhythms App

# User Manual

*Prepared as a part of Consistent Rhythms Application Development,*
*An initiative of Government of Andhra Pradesh*

# Sustainable Development Goals

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను మరియు ప్రభుత్వ సర్వీసులను ప్రజలకు అందిస్తూ *17* విభాగాలలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు *( Sustainable Development Goals - SDG)* ను *2030* సంవత్సరం లోపు సాధించే దిశగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు తేదీ అక్టోబర్ *31 2022*న *"First Plan Of Action"* లో భాగంగా వివిధ లైన్ మరియు మోడల్ డిపార్ట్మెంట్ వారు కింద తెలిపిన *8* ప్రాముఖ్యత విభాగాలకు సంబంధించి *Standard Operating Procedure (SOP)* ను తయారుచేసుకొని చివరగా *SDG* సూచికలో మొదటి స్థానం సాధించే విధంగా పనిచేయవలెనని తెలియజేశారు.

💥 *8* ప్రాముఖ్యత కలిగిన విభాగములు

*1.* రక్తహీనత ఉన్న *10-19* సంవత్సరాల వయస్సు గల కౌమారదశలో ఉన్న స్త్రీల శాతం.

*2.* రక్తహీనత ఉన్న *15-49* సంవత్సరాల వయస్సు గల గర్భిణీ స్త్రీల శాతం.

*3. 5* సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న కుంగిపోయిన పిల్లల శాతం

*4.* తక్కువ బరువు ఉన్న *5* సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల శాతం

*5.* ప్రాథమిక విద్యలో *(*క్లాస్ *1* నుంచి *8* వరకు*) Adjusted Net Enrollment Ratio*

*6.* ఉన్నత విద్య లో *(*క్లాస్ *11* నుంచి *12* వరకు *) Gross Enrollment Ratio(GER)*

*7.* మౌలిక సదుపాయాలలో ప్రాథమిక సదుపాయాలను కలిగి ఉన్న పాఠశాలల శాతం

*8.* పనిచేస్తున్న బాలికల టాయిలెట్ ఉన్న పాఠశాలల శాతం.

పైన తెలిపిన *8* విభాగములలో *1-6* వరకు విషయాలపై ప్రతి ఇంటికి సర్వే చేయడానికి వాలంటీర్లకు ఆప్షన్ ఇవ్వడం జరుగుతుంది.

పైన తెలిపిన *8* విషయాలపై ప్రతి ఇంటికి సర్వే లక్ష్యాలను సాధించేవరకు ఈ సర్వే ఒకసారి కాకుండా రెగ్యులర్ ప్రాసెస్ లో ఉంటుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం వారు గ్రామ వార్డు సచివాలయ శాఖకు వాలంటీర్ల హౌస్ హోల్డ్ సర్వే ప్రశ్నలను తయారుచేసి ఇంటింటికి సర్వే చేయవలసిందిగా తెలియజేసియున్నారు.

💥 గ్రామ వార్డు వాలంటీర్లు ప్రతి ఇంటికి *SDG* పై సర్వే కింది విధముగా చేయు వలెను
👇

*A) Volunteer Cluster Mapping App :* ముందుగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో లేనటువంటి వ్యక్తులను హౌస్ హోల్ మ్యాపింగ్ లో యాడింగ్ చేసే అవకాశం ఇవ్వటం జరుగుతుంది. కొత్తగా యాడింగ్ మరియు ముందుగా యాడింగ్ అవ్వని వారికి యాడింగ్ చేసే అవకాశం ఉంటుంది. ఏదైనా టెక్నికల్ సమస్య వలన యాడ్ అవ్వకపోతే ఈ సర్వే రెగ్యులర్ ప్రాసెస్ లో ఉండటం వలన మొదటిసారి కాకపోయినా రెండవ సారి యాడింగ్ చేసి అవకాశం ఇవ్వటం జరుగుతుంది.

*B) DA/WEDPS GSWS Login to Transfer Married Women :* వివాహం జరిగిన మహిళను వారి కన్నవారి ఇంటి నుంచి వివాహం జరిగిన వారి ఇంటికి హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో ట్రాన్స్ఫర్ చేయుటకు *DA/WEDPS* వారి లాగిన్ లో ఆప్షన్ ఇవ్వడం జరిగింది. దీనికిగాను వివాహ ధ్రువీకరణ పత్రము *(Marriage Certificate)* మరియు భార్య మరియు భర్తల బయోమెట్రిక్ */ OTP eKYC* పూర్తి చేయవలసి ఉంటుంది. అప్లికేషన్ చేసిన తర్వాత సంబంధిత *MPDO/MC* వారు ఆమోదం చేయవలసి ఉంటుంది. ఆమోదం చేసిన తర్వాత వివాహం జరిగిన మహిళ వారి భర్త వారి ఇంటికి ట్రాన్స్ఫర్ అవుతుంది.

*C) Panchayat Secretary / Ward Administrative Secretary login in GSWS Portal to Add 0-5 Age Group Children : 0-5* సంవత్సరాల మధ్య వయసు కలిగిన పిల్లలను హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో యాడింగ్ చేయుటకు పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అడ్మిన్ సెక్రటరీ వారి లాగిన్ లో అవకాశం ఉంది. దానికిగాను లబ్ధిదారులు శిశు లేదా బాల ఆధార్ సమర్పించవలెను.

*D) Volunteer SDG HH Survey (Consistent Rhythm Application) (Step2) :*

ఈ సెక్షన్ ను మొత్తం నాలుగు విభజించడం జరుగుతుంది

1. *0-5* వయసు గ్రూప్
2. *6-17* వయసు గ్రూప్
3. *18-23* వయసు గ్రూప్
4. *15-49* వయసు గల ప్రెగ్నెంట్ మహిళలు గ్రూప్.

పైన తెలిపిన 👆 నాలుగు వయసు గ్రూపుల ప్రకారము హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో ఉన్నటువంటి అభ్యర్థుల వివరాలు అనేవి వారి యొక్క ఆధార్ కార్డులో ఉన్నటువంటి వయస్సు మరియు లింగము ప్రకారము సర్వే ప్రశ్నలు అనేవి చూపించడం జరుగుతుంది.

■ సర్వే అనేది *Consistent Rhythm* మొబైల్ అప్లికేషన్ లో ఇవ్వటం జరుగుతుంది. 👇 ఇంకా అప్డేట్ కాలేదు. *[https://play.google.com/store/apps/details?id=com.cr_app.vsws_cr_android_app]*


☛ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో లేనటువంటి వారిని హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో ఆడింగ్ చేయుటకు *2022* నవంబర్ నెల, *9* నుండి *11*వ తారీకు వరకు *Volunteer Cluster Mapping App* లో ఆప్షన్ ఇవ్వటం జరుగుతుంది.

☛ సచివాలయ ఉద్యోగులు అయినటువంటి *ANM, MSK, WEA, WWDS, DA, WEDPS* వారికి *SDG* సర్వే ప్రశ్నలపై తేదీ *11* నవంబర్ *2022* న ఎడ్యుకేషన్ హెల్త్ మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది.

☛ పైన తెలిపిన 👆 సచివాలయ ఉద్యోగులు సంబంధిత *FOA ( field operation agency)* వారి ద్వారా గ్రామ వార్డు వాలంటీర్లకు తేదీ *12* నవంబర్ నుండి *14* నవంబర్ *2022* మధ్య ట్రైనింగు ఇవ్వవలసి ఉంటుంది. *#SDG*


## Volunteer Login Screen

ఇన్స్టలేషన్ పార్టు పూర్తయిన తరువాత, మీకు క్రింద చూపించిన ప్రకారంగా లాగిన్ పేజీ కనిపిస్తుంది. స్క్రీన్ మీద కనిపించినట్లుగా Username మరియు Passwordని ఎంటర్ చేయాలి. ఒకవేళ మీకు తెలియనట్లయితే, వివరాల కొరకు దయచేసి Consistent Rhythms టెక్నికల్ టీమ్ ని సంప్రదించండి.




## Set Profile

Username మరియు Passwordని  ఎంటర్ చేసిన తదుపరి మీకు క్రింద చూపించిన విధంగా వివరాలు ఎంటర్ చేసి ప్రొఫైల్ ని సెట్ చేసుకోవాలి.


గ్రామ-వార్డు సచివాలయము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## Set Profile

First Name*

Test

Last Name*

Test

Email Address

test@gmail.com

Mobile Number*

+91 9000000000

New Password*

••••••••

Confirm Password*


••••••••

Submit

# Password Reset

ఒకవేళ మీరు Password మర్చిపోయినట్లయితే, స్క్రీన్ మీద కనిపుస్తున Forgot Password లింక్ మీద క్లిక్ చేయండి. స్క్రీన్ మీద అడిగినట్లుగా User-ID లేదా Email-ID ఎంటర్ చేయండి (ఈ వివరాలు మీ ప్రొఫైల్ సెటప్ సమయంలో కాన్ఫిగర్ చేయబడింది) చేసిన తర్వాత 'రిక్వెస్ట్ రీసెట్ లింక్' మీద క్లిక్ చేయండి.


మీరు రీసెట్ పాస్ వర్డ్ లింక్ మీద క్లిక్ చేసిన తరువాత, మీ పాస్ వర్డ్ ని మార్చడం కొరకు మీరు ఒక ఇమెయిల్ ని అందుకుంటారు.







## Mobile OTP Login


ఒకవేళ మీరు యూజర్ ఐడి మరియు ఇమెయిల్ మర్చిపోయినట్లయితే, అప్పుడు మీరు రిజిస్టర్డ్ మొబైల్ నెంబరు (మీ ప్రొఫైల్ సెటప్ సమయంలో కాన్ఫిగర్ చేయబడింది) ఉపయోగించి లాగిన్ చేయవచ్చు. మీరు మొబైల్ నెంబరు లాగిన్ లింక్ మీద క్లిక్ చేసిన తరువాత, క్యాప్చా ఎంటర్ చేయమని మిమ్మల్ని అడుగుతారు మరియు తరువాత సెండ్ వోటిపిని క్లిక్ చేయండి. మీరు OTPని అందుకున్న తరువాత, దయచేసి 6 అంకెల OTP నెంబరును నమోదు చేయండి.




## Home Screen

మీరు మీ ప్రొఫైల్ ని సెట్ చేసిన తరువాత, దిగువ పేర్కొన్న విధంగా కనిపించే మెయిన్ స్క్రీన్ కు మీరు తీసుకెళ్లబడతారు. గ్యాలరీ నుంచి ఫోటోలను అప్ లోడ్ చేసే సదుపాయం ఉన్నందున లొకేషన్ కొరకు పర్మిషన్ మంజూరు చేయాలని మరియు ఫోటోలు మరియు వీడియోలను యాక్సెస్ చేసుకోవాలని యాప్ మిమ్మల్ని అభ్యర్థిస్తుంది. దయచేసి "ALLOW" మీద క్లిక్ చేయండి.








# Pregnant woman survey(15-49 years)


Sustainable Development Goals పై మనం క్లిక్ చేసిన తరువాత, దిగువ చూపించిన విధంగా పేజీ ఓపెన్ అవుతుంది. వివరాలు చూపించినా ప్రకారంగా వాలంటీర్లు ఒక ఇంటిని ఎంచుకోవాలి. ఒకవేళ ఆ ఇంట్లో ఎవరైనా గర్భిణీ స్త్రీలు ఉన్నట్లయితే “ఉన్నారు” అని లేకపోయినట్లయితే “లేరు” అని ఎంచుకోవాల్సి ఉంటుంది.


ఈ సర్వే చేయడానికి ప్రధాన కారణం, గర్భిణీ మహిళల యొక్క స్వస్థతను తెలుసుకోవడానికి.







“ఉన్నారు” అని ఎంచుకున్నట్లయితే, ఇంటిలోని గర్భిణీ స్త్రీల పేరును select చేసుకోవాలి. ముందుకు కొనసాగడం కొరకు “Next” మీద క్లిక్ చేయండి.








గర్భిణీ స్త్రీ పేరును ఎంచుకున్న తరువాత, దిగువ కనిపిస్తున్న స్క్రీన్‌షాట్ ప్రకారంగా, మొత్తం ఇంట్లో ఉన్నవారి జాబితాని చూడవచ్చు. వివరాల కనిపించిన ప్రకారంగా గర్భిణీ మహిళ పేరును ఎంచుకోవాలి.





పేరును ఎంచుకున్న తరువాత, గర్భిణీ స్త్రీలను క్రింది పేర్కొన్న ప్రకారంగా ప్రశ్నలు అడగాల్సి ఉంటుంది.

ఒకవేళ ఇంటిలో గర్భిణీ స్త్రీలు లేనట్లయితే, వాలంటీర్ దిగువ ప్రశ్నకు "లేరు" ఆప్షన్ ఎంచుకోవాలి.







గర్భిణి స్త్రీలు లేనిచో ఇంట్లో ఉన్న పిల్లల జాబితా క్రింద ఉన్న స్క్రీన్‌షాట్లో ప్రకారం కనిపించటం జరుగుతుంది. తదుపరి పిల్లల పేరును ఎంచుకుని సర్వే ను కొనసాగించవలసి ఉంటుంది.






## Adolescent Girl(10-19 Years)

కౌమారదశలో ఉన్న బాలికల ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశం.

ఒకవేళ బాలికలు 19 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నట్లయితే, దిగువ స్క్రీన్‌షాట్లో చూపించిన ప్రకారంగా Education Survey & Adolescent Girl ఫారమ్ లు కనిపిస్తాయి. వాలంటీర్ ఆ రెండు ఫారాలను పూర్తి చేయవలసి ఉంటుంది.



గ్రామ-వార్డు సచివాలయము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
HH726630288346202010080200005190
BYREDDY VENKATA BHANU KIRAN REDDY
Gender : MALE
DOB : 27-03-2019
8106722067
District Name : YSR KADAPA
Kudumula Madhavi
Gender : FEMALE
DOB : 10-07-1983
8106722007
District Name : YSR KADAPA
Pamugari Pujitha
Gender : FEMALE
DOB : 14-01-2012
8106722007
District Name : YSR KADAPA



గ్రామ-వార్డు సచివాలయము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
Pamugari Pujitha
Gender : FEMALE
DOB :14-01-2012
8106722007
District Name : YSR KADAPA
Education Survey
Adolescent Girl


గ్రామ-వార్డు సచివాలయము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
Adolescent girl
గత 3 నెలల్లో ANM చిన్నారికి ఏమైనా రక్త పరీక్షలు * చేశారా?
చెశారు
చెయలెదు
స్త్రీ కింది లక్షణాలను కలిగి ఉంటే దయచేసి * గుర్తించండి.
చేతుల్లో పాలిపోవడం
కళ్ళు & చర్మంలో పాలిపోవడం
ఊపిరి ఆడకపోవడం
అలసట
పెళుసుగా ఉండే గోర్లు
పుల్లని నాలుక
Submit

## Education Survey (6-17 years)


ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలు స్కూల్ లేదా కాలేజ్ నందు ఎన్రోల్ అయ్యారా లేదా తెలుసుకోవడం.
సర్వేలోని ఫారం దిగువ పేర్కొన్న విధంగా కనిపిస్తుంది, ఇక్కడ పిల్లల పేరును ఎంచుకోవాలి. తరువాత, క్రిందాడిగిన విధంగా ప్రశ్నలన్నింటికీ సమాధానాలను సేకరించి ఫారం ను సబ్మిట్ చేయవలసి ఉంటుంది.




# Children Survey(0-5 Years)

పిల్లాడి పేరును ఎంచుకొనగానే క్రింద చూపిన విధంగా ఒక ఫారం ఓపెన్ అవుతుంది. ఫారం లో కనిపించే ప్రశ్నలన్నిటికీ సరైన సమాధానాలను సేకరించి ఆ సర్వే పూర్తిచేయాల్సి ఉంటుంది.





గ్రామ-వార్డు సచివాలయము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పిల్లవాడికి అవసరమైన అన్ని టీకాలు వేసారా?*


- [x] పుట్టినప్పుడు BCG టీకా
- [x] ఓరల్ పోలియో టీకా
- [x] హెపటైటిస్ బి టీకా
- [x] ROTA
- [ ] IVP
- [x] పెంటావాలెంట్ టీకా
- [x] PCV టీకా
- [x] విట్ ఎ టీకా
- [ ] మీజిల్స్ రుబెల్లా టీకా
- [x] JE టీకా
- [x] DPT టీకా

చిన్నారికి గత వారం IFA సిరప్ ఇవ్వబడిందా?*

(●) అవును ( ) కాదు

గత 6 నెలల్లో పిల్లలకు నులిపురుగుల నిర్మూలన చేశారా?*

( ) అవును (●) కాదు



గ్రామ-వార్డు సచివాలయము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

గత నెలలో మీ అంగన్‌వాడీలో (లేదా పరిసరాల్లో) మీ చిన్నారికి ఏదైనా ఎత్తు మరియు బరువు తనిఖీలు చేశారా?*

( ) అవును (●) కాదు

పిల్లలకి ఈ క్రింది లక్షణాలు ఉన్నాయా?*

- [ ] చేతుల్లో పాలిపోవడం
- [ ] కళ్ళు & చర్మంలో పాలిపోవడం
- [ ] ఊపిరి ఆడకపోవడం
- [ ] అలసట
- [ ] పెళుసుగా ఉండే గోర్లు
- [ ] పుల్లని నాలుక

పిల్లల వయస్సుకు తగిన బరువు ఉందా?*

(●) అవును ( ) కాదు


పిల్లల వయస్సుకు తగిన ఎత్తు ఉందా?*


( ) అవును (●) కాదు

Submit

## Gender & Age Edit Feature

జెండర్ మరియు వయస్సు వివరాలు కనిపించకపోతే, మీకు స్క్రీన్ మీద చూపించిన విధంగా వివరాల్ని తెలుసుకొని అప్డేట్ చేసుకోవాలి.



# Technical Support Details

Email us at

support@vsws.co.in

Please call

915-4409-663

915-4409-886

915-4409-884